


RNI No. TEL/TEL/2018/76342

# లోకంతీరు

LOKAMTEERU TELUGU DAILY

సామాజిక, రాజకీయ దిన పత్రిక

ప్రచురణ : నిజామాబాద్ గురువారం 29-08-2024 ఎడిటర్ : బ్యాగల్ శ్రీనివాస్ సంపుటి : 06 సంచిక : 228 పేజీలు : 4 వెల : రూ 2-00

PUBLISHED : NIZAMABAD THURSDAY 29 AUGUST 2024 EDITOR : BYAGAL SRINIVAS VOLUME : 06 ISSUE : 228 PAGES : 4 Rs : 2.00

## పశ్చిమ బెంగాల్‌లో కాల్పుల కలకలం..

న్యూఢిల్లీ,ఆగస్ట్28: పశ్చిమ బెంగాల్‌లో కాల్పుల కలకలం రేపాయి. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని భాట్పారాలో తన కారుపై టీఎంసీ కార్యకర్తలు కాల్పులు జరిపారని బీజేపీ నేత ప్రియాంగు ఆరోపించారు. హత్యాయత్నంలో భాగంగా ఏడు రౌండ్లు కాల్పులు జరిపినట్లు ఆయన ఆరోపణలు చేశారు. ఈ కాల్పుల్లో ఇద్దరికి గాయాలు గాయాలయినట్లు తెలుస్తోంది. వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.ఈ ఘటనలో కారు అద్దాలు ధ్వంసమైన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు.

## సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం

### ఏర్పాటుకు సంబంధించి భూమిపూజ
### డిసెంబర్ 9నాటికి విగ్రహావిష్కరణ
### పూజలో పాల్గొన్న సిఎం రేవంత్, మంత్రులు





హైదరాబాద్,ఆగస్ట్28 తెలంగాణ సచివాలయంలో డిసెంబర్ 9 నాటికి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇప్పటికే స్థలపరిశీలన చేసిన చోట విగ్రహం ఏర్పాటుకు పూనుకుంది. ఈ మేరకు బుధవారం భూమి పూజ నిర్వహించింది. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రక్రియ చేపట్టారు. వేదమంత్రాలుగా సాక్షింగా 11 గంటలకు రేవంత్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు, అధికారులు పలుమార్లు చర్చించి సచివాలయంలో పోర్టికోకు ఎదురుగా విగ్రహం ఏర్పాటుకు నిర్ణయించారు. మెయిన్ గేట్ నుంచి భవనం లోపలకు వెళ్ళే క్రమంలో అందరికీ కనిపించేలా దాన్ని రూపొందిస్తున్నారు. అక్కడే ఇవాళ భూమి పూజ జరిగింది. దీన్ని శరవేగంగా డిసెంబర్ 9 నాటికి పూర్తి చేయాలి ప్రభుత్వం సంకల్పించింది. 2009లో డిసెంబర్ 9న అప్పటి కేంద్ర హోంమంత్రి చిదంబరం తెలంగాణ ఇస్తున్నట్టు ప్రకటించారు. అందుకే ఆ తేదీన విగ్రహావిష్కరణ చేయాలని నిర్ణయించారు. జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ ఆర్టిస్టులు, తెలంగాణకు చెందిన కళాకారులు రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహాలను పరిశీలించిన తర్వాత ఫైనల్ విగ్రహాన్ని ఖరారు చేయనున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే ఉంటుందంటున్నారు. విగ్రహం తెలంగాణ సంస్కృతి చాటి చెప్పేలా ఉంటుందని చెబుతున్నారు. తెలంగాణ ప్రజల దయాగుణం, త్యాగనిరత, మహిళల రూపం అన్నీ కలిసేలా రూపొందించనున్నారు. దసరా వరకు మంచిరోజులు లేవని వేదపండితులు చెప్పడంతోనే ఇప్పుడు హడావుడిగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంకల్పం, పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఉండదని తెలంగాణ ఉద్యమకారులు నిరూపించారన్నారు. సోనియమ్మ మాట ఇస్తే అది శిలాశాసనమని తెలంగామ రాష్ట్ర ఏర్పాటు నిరూపిచిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చారని గుర్తు చేశారు. పదేళ్లు పరిపాలన చేసిన వారు తెలంగాణ తల్లిని తెరమరుగు చేశారని విమర్శించారు. నేనే తెలంగాణ.. తెలంగాణనే నేను అనే విధంగా గత పాలకులు వ్యవహరించారని ధ్వజమెత్తారు. ప్రజాప్రభుత్వం అలాంటి విధానాలకు వ్యతిరేకమని స్పష్టం చేశారు. సచివాలయం తెలంగాణకు, తెలంగాణ ప్రజలకు గుండెకాయలాంటిదని అందుకే అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. గత పాలకులు పదేళ్లు సచివాలయంలోకి ప్రజలకు ప్రవేశం కల్పించలేదని తెలిపారు.

అదే కాకుండా సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసేందుకు వారికి మనసు రాలేదని ఆరోపించారు. ట్యాంక్ బండ్ నలువైపులా ఎంతో మంది ప్రముఖుల విగ్రహాలు ఉన్నాయని గుర్తు చేసిన రేవంత్ రెడ్డి.. దేశం కోసం ప్రాణాలు అర్పించిన రాజీవ్ గాంధీ విగ్రహం లేకపోవడం లోటుగా కనిపించిందని అభిప్రాయపడ్డారు. మేధావుల సూచన మేరకే సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీన్ని వివాదం చేసేందుకే తెలంగాణ తల్లి విగ్రహంతో ముడి పెట్టారని ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉండి వాళ్లు తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయలేదని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రారంభిస్తామని ఇప్పటికే రేవంత్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా విగ్రహం ఏర్పాటుకు ఇవాళ రేవంత్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు ఇవాళ శుభ దినమని పేర్కొన్నారు. పదేళ్ల నుంచి తెలంగాణ తల్లి తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. 2004 కరీంనగర్‌లో తమ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ మాట ఇచ్చారని.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తరువాత అనేక రకాలుగా వెనుక బడ్డారన్నారు. తెలంగాణ తల్లిని వెనక్కి నెట్టి వారే సర్వం అన్నట్లు గత పాలకులు వ్యవహరించారన్నారు. ముళ్ళ కంచె ఏర్పాటు చేసుకొని రాజ భోగం అనుభవించారన్నారు. అది ఒకప్పుడు ఘడీల భవనమని.. ఇప్పుడు మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవనమని పేర్కొన్నారు. పదేళ్లు ముఖ్యమంత్రి , మంత్రులు ఎవరూ అందుబాటులో లేరని.. అసలు సచివాలయంలోకి సామాన్యులకు ఎంట్రీయే లేదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వేల కోట్లు ఖర్చు చేసి సచివాలయం నిర్మించిన వాళ్లకు కోటి రూపాయలు పెట్టి తెలంగాణ తల్లి విగ్రహం పెట్టలేకపోయారని రేవంత్ విమర్శించారు. దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన రాజీవ్ గాంధీ విగ్రహం సచివాలయం ఎదురుగా పెట్టాలని నిర్ణయించామని తెలిపారు. సచివాలయం ఎదురుగా ఖాళీ స్థలంలో కొంతమంది తమ కోసం ఆపారన్నారు. తెలంగాణ తల్లి అంటే దర్పం, పోరాట పటిమకు స్ఫూర్తి అని రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణ తల్లి దొరల కోటలో బందీ కావొద్దన్నారు.

## మేనిఫెస్టో హామీలకు కాంగ్రెస్ మంగళం

### కత్తిమీద సాములా పంటలు పండించడం...విక్రయించడం
### రైతు వ్యతిరేక విధానాలు ఇప్పటికైనా వీడండి
### సిఎం రేవంత్‌కు హరీష్ రావు లేఖ

హైదరాబాద్,ఆగస్ట్28 : మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ నేతలు మంగళం పాడారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఎద్దేవా చేశారు. అదే తీరుగా ఇప్పుడు మద్దతు ధర ప్రకారం పంటలు కొనుగోలు చేసే బాధ్యతను విస్మరిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో పంటలు పండించడం, పండించిన పంటలను విక్రయించుకోవడం రైతన్నకు కత్తిమీద సాముగా మారిందన్నారు. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచుతున్న తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి వ్యవసాయ, రైతు వ్యతిరేక విధానాలను వీడాలన్నారు. మార్క్ ఫెడ్ ద్వారా పెసర కొనుగోలు కేంద్రాలు, జిల్లాల్లో తక్షణం ఏర్పాటు చేయాలన్నారు. రైతులు నష్టపోకుండా చూడాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని హరీష్ రావు పేర్కొన్నారు. ఆహార పంటల బదులు పప్పుధాన్యాల సాగుతో మెరుగైన లాభాలు సాధించ వచ్చన్న రైతుల ఆశలు అడియాశలు చేసేలా మీ ప్రభుత్వం వ్యవహరించడం శోచనీయమని సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది క్వింటా పెసరకు మద్దతు ధర రూ. 8,682 ప్రకటించినప్పటికీ ఆ ధరకు ఎవరూ కొనుగోలు చేయని పరిస్థితి నెలకొందన్నారు. దీంతో వ్యవసాయ మార్కెట్లు, గ్రామీణ ప్రాంతాల వ్యాపారులకు పంటను క్వింటా రూ.6,000 నుంచి రూ.6,500 మధ్యనే రైతులు విక్రయిన్నారని హరీష్ రావు పేర్కొన్నారు. ప్రైవేటు వ్యాపారులు ఆడిందే ఆటగా మారటంతో రైతులు క్వింటాకు రూ.2,500 పైగా నష్టపోతున్నారన్నారు. ఈ సంవత్సరం మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో మీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హరీష్ రావు తెలిపారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం, కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం ప్రదర్శించడం పెసర పంట రైతులకు శాపంగా మారిందన్నారు. కష్టపడి పండించిన పంటను మద్దతు ధరకు విక్రయించే పరిస్థితి లేదని ఖమ్మం, మహబూబాబాద్, వికారాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, నారాయణ పేట, సూర్యపేట తదితర జిల్లాల రైతులు తీవ్ర ఆవేదన, ఆందోళన చెందుతున్నారని హరీష్ రావు పేర్కొన్నారు.

## హైదరాబాద్ లో కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం.






నిజామాబాద్ ,ఆగస్టు 28(లోకంతీరు):ఐదున్నర నెలల తర్వాత హైదరాబాద్ లో అడుగుపెట్టిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు అపూర్వ స్వాగతం లభించింది. మంగళవారం నాడు జైలు నుంచి విడుదలైన ఎమ్మెల్సీ కవిత.... బుధవారం నాడు మధ్యాహ్నం తన సోదరుడు, మాజీ మంత్రి కేటీఆర్, ఆమె భర్త అనీల్, కుమారుడు ఆదిత్య, ఇతర బీఆర్ఎస్ నాయకులతో కలిసి హైదరాబాద్ కు పయనమయ్యారు.సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు హైదరాబాద్ కు చేరుకున్న ఎమ్మెల్సీ కవితకు శంషాబాద్ విమానాశ్రయంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఘనస్వాగతం పలికారు. " కేసీఆర్ జిందాబాద్ ... బీఆర్ఎస్ జిందాబాద్... జై తెలంగాణ" నినాదాలు మార్మోగాయి. భారీ ర్యాలీతో బంజారాహిల్స్ లోని తన నివాసానికి చేరుకున్నారు. తన నివాసం వద్ద కార్యకర్తలు బాణాసంచ కాల్చి స్వాగతం పలికారు. తన నివాసం వద్ద కార్యకర్తలకు, అభిమానులకు అభివాదం చేశారు. ఇంటికి చేరుకున్న ఎమ్మెల్సీ కవిత తన తల్లి శోభమ్మకు పాదాభివందనం చేసి ఆత్మీయ ఆలింగనం చేశారు. ఈ క్రమంలో వారు భావోద్వేగానికి లోనయ్యారు. అదే సమయంలో తన సోదరుడు కేటీఆర్ కు ఎమ్మెల్సీ కవిత రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ.... నిజం గెలిచిందని, ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కష్టసమయంలో కేసీఆర్ కు, తనకు, తన కుటుంబానికి అండగా ఉన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎటువంటి తప్పు చేయని తాను కడిగిన ముత్యంలా బయటికి వస్తాను అన్న విశ్వాసం మొదటి నుంచి తనకు ఉందని తెలిపారు. ప్రజల సమస్యలపై ప్రజా క్షేత్రంలో తను కొట్లాడుతూనే ఉంటానని అన్నారు. "నేను ఏ తప్పు చేయలేదు. ఎప్పటికైనా న్యాయం గెలిచి తీరుతుంది. నేను ఎలాంటి తప్పు చేయలేదు కాబట్టి ఏదో ఒక రోజు నిజమేంటనేది తెలుస్తుంది. ఆ రోజు వరకు నా పోరాటం ఆగదు. కేసీఆర్ నాయకత్వంలో పోరాడతా. ప్రజా క్షేత్రంలో ఇంకా బలంగా పనిచేస్తా. ఇక నుంచి బీఆర్ఎస్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటా. ఈ కేసు నుంచి కడిగిన ముత్యంలా బయటపడతా అనే నమ్మకం, విశ్వాసం రెండూ నాకు ఉన్నాయి." అని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు. తాను తెలంగాణకు, తన ఇంటికి రావడం సంతోషంగా ఉందని అన్నారు.

## విద్యార్థినులు జాగరూకతతో ఉండాలి...

### మహిళా శిశు సంక్షేమ శాఖ




నిజామాబాద్, ఆగస్టు 28(లోకంతీరు):విద్యార్థినులు, మహిళలు తమ హక్కుల పరిరక్షణ కోసం జాగరూకతతో మెలగాలని మహిళా శిశు సంక్షేమ సాధికారత కేంద్రం ప్రత్యేక ప్రతినిధి శ్రీమతి కవిత అన్నారు. నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం ప్రిన్సిపల్ శ్రీ బుద్ధిరాజ్ అధ్యక్షతన మహిళా సాధికారత పై జరిగిన సమావేశంలో కవిత మాట్లాడారు. ప్రస్తుత తరుణంలో మహిళలు, విద్యార్థినులు తమ పట్ల సమాజంలో జరుగుతున్న దాడులు, లైంగిక వేధింపుల నుండి రక్షణ కోసం అప్రమత్తతతో ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులు తమ విద్య పై శ్రద్ధ వహిస్తూ ఉన్నత చదువులు చదవాలని అన్నారు. సమాజంలో తమ స్నేహితులను, మహిళలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. తాము తమ పరిరక్షణ కోసం పాటుపడుతూ, ఇతరులను సైతం చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా బాలిక శిశు సంరక్షణ, మహిళా సంరక్షణ, బాల్యవివాహాలను అరికట్టడం వంటి అంశాలలో విద్యార్థులు చైతన్యవంతంగా ఉండాలని అన్నారు. అలాగే తమ ఆత్మ పరిరక్షణ కోసం ఎదిరించేందుకు కూడా సిద్ధంగా ఉండాలని, తమకు కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మహిళల పై విద్యార్థినులు పై జరుగుతున్న లైంగిక వేధింపులు దాడులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కల్పిస్తున్న న్యాయ సాధికారతను, పోలీసు వ్యవస్థను, మహిళా సాధికారతను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు .కళాశాల ప్రిన్సిపల్ శ్రీ బుద్ధిరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు ముందుగా చదువుపై శ్రద్ధ వహిస్తూ సమాజంలో ఉన్న రుగ్మతలను అరికట్టడానికి కృషి చేయాలని అన్నారు. అలాగే విద్యార్థులు ఎక్కడ తాము తప్పు చేయకుండా ఉండాలని సూచించారు.సమావేశంలో ప్రభుత్వ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు శ్రీ నరసయ్య కళాశాల అధ్యాపకులు పలువురు పాల్గొన్నారు

## పాముకాటుకు గురైన కానిస్టేబుల్

### ఆస్పత్రిలో పరామర్శించిన గవర్నర్



ములుగు,ఆగస్ట్28(ఆర్ఎన్ఎ): గవర్నర్ పర్యటనలో పాము కాటుకు గురై ములుగు ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పోలీస్ కానిస్టేబుల్ ప్రశాంత్‌ను రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,మంత్రి దనసరి సీతక్కతో కలిసి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. గవర్నర్ వెంట జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ షబరిష్, తదితరులు ఉన్నారు. కాగా, గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ములుగు జిల్లా పర్యటనలో అపశ్రతి చోటు చేసుకుంది.గవర్నర్ పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘ టనలు చోటు చేసుకోకుండా గ్రేహౌండ్స్‌తో అధికారులు ముందస్తుగా భారీగా భద్రతా దళాలను మోహరిం చారు. వెంకటాపూర్ మండలంలోని దట్టమైన అడవిలో విధుల్లో ఉన్న గ్రేహౌండ్ పోలీస్ కానిస్టేబుల్ గుండ్ల ప్రశాంత్ అనే వ్యక్తికి పాము కాటు వేయడంతో అస్వస్థతకు గురయ్యాడు.

# సంపాదకీయం

గురువారం 29-08-2024

## హద్దుమీరుతున్న నేతల వ్యాఖ్యలు

తెలుగు రాష్ట్రాల రాజకీయాలు ఆందోళనకరంగా ఉంటున్నాయి. రాజకీయ పార్టీలు సంయమనం కోల్పోతు న్నాయి. రాజకీయపార్టీల విమర్శలు హద్దులు దాటుతున్నాయి. భాష కూడా హద్దు మీరుతోంది. ఉన్నత పదవుల్లో ఉన్నవారు సైతం హద్దుమీరి మాట్లాడుతున్నారు. ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రాగానే కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా ఉన్న బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు దారుణం. హోంశాఖ నిర్వహిస్తున్న వారే ఇలా మాట్లాడడం సరికాదు. అలాగే ఎపిలో బుద్దా వెంకన్న కూడా హద్దుమీరి మాట్లాడుతున్నారు. కెటిఆర్, హరీష్ రావు, ఇతర బిఆర్ఎస్ నేతలు కూడా విమర్శలు చేసేముందు పరిధి మేరకు మాట్లాడాలి.అధికారం కోల్పోయిన వారు హద్దుమీరరాదు. అలాగే అధికారంలో ఉన్న వారు మరింతగా నాలుకను అదుపులో పెట్టుకోవాలి. ఇది ఇరు రాష్ట్రాల నేతలకు వర్తిస్తుంది. విమర్శలు, ప్రతివిమర్శలు వ్యక్తిగతంగా మారుతున్నాయి. ఇలాంటి అవాంఛనీయ ఘటనలు సరికాదు. గతంలో రాజకీయమంటే ఏం చేశామో..ఏం చేయబోతున్నామో చెప్పేవారు. కానీ ఇప్పుడు అంతు చూస్తాం అన్న ధోరణిలో హెచ్చరికలు చేస్తున్నారు. బండి సంజయ్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇందుకు ఉదాహరణ. ఫలితంగా ఉద్రిక్తతలు ఏర్పడుతున్నాయి. పార్టీల మధ్య సిద్దాంత పరంగా ఉండాల్సిన విభేదాలు వ్యక్తిగత వైషమ్యాలకు దారితీస్తున్నాయి. రాజకీయ ప్రత్యర్థులను గతంలో గౌరవించేవారు. ఎన్నికల్లో ప్రత్యర్థిని ఓడించి తీరాలన్న కసి ఉండేది కాదు. కానీ వ్యక్తిగత కక్షలు ఉండేవి కావు. రాయలసీమలో ఫ్యాక్షన్ నాయకులకు ఆయా నియోజక వర్గాల్లో పట్టు ఉండేది. ఎన్నికలప్పుడు గెలుపు కోసం ఫ్యాక్షన్ నాయకులు రిగ్గింగ్‌కు పాల్పడేవారు. అయినా అధికార పార్టీకి చెందినవారు పోలీసులను ప్రయోగించేవారు కాదు. సోషల్ మీడియాలో కూడా విమర్శలకు ఓ హద్దు ఉండాలి. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామనే విషయం మరచిపోతున్నాం.ముఖ్యమంత్రిని, మంత్రులను విమర్శించడం సహజం. అయితే అదికూడా ప్రజాస్వామ్యబద్దంగా ఉండాలి. భాషలో అసభ్యత ఉండరాదు. ఒకవేళ హద్దులు మీరితే కేసులు పెట్టవచ్చు. ఇప్పుడు తెలంగాణలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా చేయాల్సిన బాధ్యత అధికార, విపక్షాలపై ఉంది. అధికారంలో ఎవరున్నా అభివృద్ధికి ఆటంకం కలగరాదు. అయితే రాజకీయంగా వివిధ పార్టీలు చేస్తున్న విన్యాసాలు, విమర్శలు సరికాదు. అవి ప్రజల శాంతియుత జీవనానికి భంగం కలిగించరాదు. ప్రతిపక్ష నాయకులు సొంత నియోజకవర్గానికి వెళ్ల కూడదనే ర్యాలీలు తీసినా, ధర్నాలు చేసినా అడ్డుకోవడం గతంలో ఎపిలో చూశాం. ఇప్పుడు అంతా సర్దుకుంది. ప్రజలకు స్వేచ్ఛ లభించింది. పెడ ధోరణులను సమాజం పట్ల బాధ్యత ఉన్న ప్రతి ఒక్కరూ ఖండించాలి. లేనిపక్షంలో రౌడీలే రాజ్యమేలుతారు. గతంలో ఎపిలో మాజీ ముఖ్యమంత్రి అన్న కనీస బాధ్యత కూడా లేకుండా చంద్రబాబు పర్యటనకు వెళ్లినప్పుడు అధికార పక్షమైన వైసీపీకి చెందినవారు అడుగడుగునా అడ్డుకునే ప్రయత్నం చేయడం చూశాం. రాజకీయాల్లో ఇది పెడ ధోరణిగా చెప్పవచ్చు. రాజకీయ ప్రత్యర్థులు వారి నియోజకవర్గాల్లో స్వేచ్ఛగా తిరగకుండా అడ్డుకోవడం ఎన్నడూ జరగలేదు. అధికారం ఉంది కదా అని దౌర్జన్యాలకు పాల్పడటం సరికాదు. తమ దుర్మార్గాలకు పోలీసులను కవచంగా వాడు కోవడం కూడా సరికాదు. అధికారం శాశ్వతం కాదు.గౌరవప్రదమైన వ్యక్తులు రాజకీయాల్లో కొనసాగగలరా అన్నదా ఆలోచించాలి. రాజకీయాల్లోకి రౌడీయిజం జొప్పిస్తే రౌడీలు, నేరస్తులే పాలకులుగా ఉంటారు. పోలీసులు కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఇటువంటి సంస్కృతిని అనుమతించడం వల్ల భవిష్యత్తులో వారి కుటుంబాలకు కూడా రక్షణ లేకుండా పోతుంది. పోలీసులు తమ ధర్మాన్ని విస్మరించి అధికార పార్టీ ఏజెంట్లుగా మారిపోవడం సరికాదు. ఇవన్నీ గమనిస్తుంటే సంప్రదాయ రాజకీయాలకు కాలం చెల్లినట్టు కనిపిస్తోంది. ఈ సందర్భంగా పోలీసుల పాత్రపై చర్చ జరగాల్సిన అవసరం ఉంది. శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారిపోతే ఎవరికి మాత్రం రక్షణ ఉంటుంది? గతంలో బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారంటూ కేసీఆర్ ప్రభుత్వం ఆయన పాదయాత్రను అడ్డుకోగా హైకోర్టు అనుమతి ఇచ్చింది. బిజెపి,కాంగ్రెస్ పార్టీలను అడ్డుకునే క్రమంలో కేసీఆర్ దూకుడుగా వ్యవహరించారు. ఇప్పుడు అధికారం పోయింది. అయినా ప్రజల్లో మార్పు వచ్చినా పార్టీల్లో మార్పు రావడం లేదు. కవిత బెయిల్ అన్నది కోర్టు తీసుకున్న నిర్ణయం దానిని విమర్శించడం సరికాదు. న్యాయస్థానాలను గౌరవించాలి. న్యాయస్థానాలను గౌరవించకుంటే..రేపు తమకు అన్యాయం జరిగినప్పుడు బాధపడాల్సి వస్తుంది. పార్టీలు ఏవైనా, వ్యక్తులు ఎవరైనా హద్దుమీరరాదు. తాము అధికారంలో ఉన్నా..లేకున్నా హుందాగా ఉండాలి. హుందాగా మాట్లాడాలి. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల సమష్టి కృషి వల్లే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఢిల్లీ మద్యం కేసులో బెయిల్ వచ్చిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు గర్హనీయం. కవితకు బెయిల్ ఇప్పించడంలో విజయం సాధించినందుకు కంగ్రాట్స్ అంటూ కాంగ్రెస్, ఆ పార్టీ న్యాయవాదులను ఎద్దేవా చేశారు. మీ అవిశ్రాంత కృషి చివరికి ఫలించిందని విమర్శిస్తూ ఎక్స్‌లో ఓ పోస్ట్ పెట్టారు. నిజానికి హోంశాఖ సహాయమంత్రిగా లిక్కర్ కేసును ఎందుకు త్వరగా తేల్చలేదో చెప్పాలి. ఇకపోతే బీఆర్ఎస్ నేత బెయిల్‌పై బయటకు వచ్చారని, కాంగ్రెస్ నేత రాజ్యసభలోకి వెళుతున్నారని, కేసీఆర్ అద్భుతమైన రాజకీయ చతురతకు హాట్సాఫ్ అని పేర్కొన్నారు. బెయిల్ కోసం వాదించిన వ్యక్తికి బీఆర్ఎస్ పార్టీ మద్దతివ్వగా, కాంగ్రెస్ పార్టీ ఆ వ్యక్తిని రాజ్యసభకు నామినేట్ చేసిందని అన్నారు. ఈ క్విడ్ ప్రో కో వ్యవహారంలో భాగస్వాములు అభినందనలు తెలిపారు. విలీనం మాటా, ముచ్చట పూర్తయ్యాయని, ఇక అప్పగింతలే మిగిలాయని ఎద్దేవా చేశారు. రాజకీయాల్లో రేపురేపు ఏం జరుగుతాయో చెప్పలేం. అప్పుడు ఇదే మాటలకు బండి కట్టుబడి ఉంటారా అన్నది చెప్పాలి.

# ఓటరు జాబితాకు అందరూ సహకరించాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ఆగస్టు 28 లోకంతీరునూతన ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి నూతన ఓటర్ జాబితా తయారు 2025 పై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ జాబితా నమోదు అనేది నియంత్ర ప్రక్రియ అని ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు మరియు కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి సర్వే చేసి చనిపోయిన ఓటర్ల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించి, ఇతర ప్రాంతాల నుంచి షిఫ్ట్ అయిన వారి పేర్లను జాబితాలో చేర్చడం, ఇతర ప్రాంతాలకు షిఫ్ట్ అయిన వారి పేర్లను తొలగించాలి. 1 జనవరి 2025 వరకు 18 సంవత్సరాల వయసు నిండినవారిని ఓటరుగా నమోదు చేసే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. నాణ్యత గల ఓటర్ జాబితాను తయారు చేయడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి, ఆర్డీవోలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు కిరణ్, మహమ్మద్ సర్వర్, బిజెపి పార్టీ నుండి వేణు, సంతోష్ రెడ్డి, ఏఐఎంఐఎం జఫర్ ఖాన్, టిడిపి కసిమాలి, బీఎస్పీ హరిలాల్, ఆమ్ ఆద్మీ పార్టీ లాల్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురం పరిసర ప్రాంతాల్లో భూ ప్రకంపనలు

శ్రీకాకుళం,ఆగస్ట్28 : ఇచ్ఛాపురం పరిసర ప్రాంతాల్లో బుధవారం తెల్లవారుజామున స్వల్ప భూకంపం సంభవించింది. అందరూ నిద్రిస్తున్న సమయంలో ఉదయం 3:45గంటలకు భూకంపం వచ్చింది. రెండు సెకన్లపాటు కంపించడంతో ప్రజలంతా తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఒక్కసారిగా నిద్రలోనుంచి లేచి వీధుల్లోకి పరుగులు తీశారు. కాసేపు ఏం జరిగిందో అర్థం కాక అయోమయానికి గురయ్యారు. భారీస్థాయిలో వచ్చి ఉంటే తమ పరిస్థితి ఘోరంగా ఉండేదని స్థానికులు చర్చించు కుంటున్నారు.

# నిజామాబాద్ ను ప్రమాద రహిత జిల్లాగా నిలుపుదాం

**అవగాహన సదస్సులో జిల్లా జడ్జి, కలెక్టర్, సీ.పీ పిలుపు**

**హెల్మెట్ ధారణను అలవాటుగా మలుచుకోవాలని హితవు**










నిజామాబాద్, ఆగస్టు 28(లోకంతీరు) : నిజామాబాద్ ను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని జిల్లా జడ్జి సునీత కుంచాల, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ పిలుపునిచ్చారు. నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పోలీస్ శాఖ, న్యాయ సేవాధికార సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం పోలీస్ పరేడ్ మైదానంలో ట్రాఫిక్ నిబంధనలు, ప్రత్యేకించి ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించాల్సిన ఆవశ్యకతపై హైస్కూల్, కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరేడ్ గ్రౌండ్ నుండి కోర్టు కాంప్లెక్ చౌరస్తా వరకు ప్లకార్డులను ప్రదర్శిస్తూ ర్యాలీ జరిపారు. జిల్లా జడ్జి, కలెక్టర్, సీ.పీలు సైతం హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల కలిగే నష్టాల గురించి పోలీస్ కళాజాత బృందం సభ్యులు పాటలు, ప్రదర్శనల ద్వారా అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి సునీత కుంచాల మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అతివేగంగా వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నారని, వ్యక్తిగతంగా వారి కుటుంబాలతో పాటు సమాజానికి, ఇతరులకు కూడా తీరని నష్టం కలిగిస్తున్నారని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులు కూడా నేరస్థులుగా పరిగణించబడతారని, చట్ట ప్రకారం మూడేళ్ళ వరకు కారాగార శిక్ష, రూ. 25 వేల వరకు జరిమానా విధించబడుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎట్టి పరిస్థితుల్లోనూ మైనర్లకు వాహనాలు నడిపేందుకు అనుమతించకూడదని, లైసెన్స్ కలిగిన వారు మాత్రమే వాహనాలు నడపాలని జిల్లా జడ్జి హితవు పలికారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని విద్యార్థులకు హితవు పలికారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని కలెక్టర్ సూచించారు. ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలని, దీనిని కనీస బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఎదుటివారి వల్ల ప్రమాదాలకు గురైన సందర్భాలలోనూ హెల్మెట్ ప్రాణాపాయ స్థితి నుండి కాపాడుతుందని గుర్తు చేశారు. ముఖ్యంగా అనేకమంది విద్యార్థులు, యువత సెల్ ఫోన్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారని, ఈ వైఖరిని విడనాడి ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, తమ కుటుంబ సభ్యులకు, ఇరుగుపొరుగు వారికి, బంధువులకు కూడా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోయిన వారి బాధిత కుటుంబాలకు ఎంత చేసినా వారికి కలిగే నష్టాన్ని ఎవరూ పూడ్చలేరని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ విధిగా పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని, నిజామాబాద్ జిల్లాను ప్రమాదాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ, దేశంలో రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి గంటకు 19 మంది మృత్యువాత పడుతున్నారని, నిజామాబాద్ జిల్లాలో గతేడాది 337 మంది, ఈ ఏడాది ఇప్పటికే 218 మంది ప్రాణాలు కోల్పోయారని, వీరిలో ద్విచక్రవాహనదారులు సంఖ్యనే అధికంగా ఉందని గణాంకాలతో సహా వెల్లడించారు. ఇది ఎంతో ఆందోళన కలిగించే అంశమని, ప్రతి ఒక్కరు ప్రమాదాల తీవ్రతను గుర్తించి వాటి బారిన పడకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. వాహనాల సంఖ్య పరంగా చూసినా టూవీలర్స్ ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలో మొత్తం వాహనాల సంఖ్య 447923 కాగా, అందులో ద్విచక్ర వాహనాలు 370789 ఉన్నాయని అన్నారు. అత్యధిక మంది హెల్మెట్ ధరించకుండా టూవీలర్స్ నడుపుతూ ప్రమాదాల బారిన పడుతున్నారని, వారిలో 55 శాతానికి పైగా యువతనే బాధితులుగా ఉంటున్నారని సీ.పీ ఆవేదన వెలిబుచ్చారు. హెల్మెట్ ధరిస్తే ప్రాణాపాయం బారి నుండి తమనుతాము కాపాడుకోవచ్చని హితవు పలికారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలను ముమ్మరం చేశామని, అయితే ఎవరికివారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు. హెల్మెట్ల వినియోగం అత్యావశ్యకం, సురక్షితం అనే విషయాన్ని పిల్లలకు విద్యార్థి దశ నుండే అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని తల్లిదండ్రులు, గురువులను కోరారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం అనర్థదాయకమని జాగ్రత్తలు సూచించారు. రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోతే, తల్లిదండ్రులు పడే మానసిక క్షోభ వర్ణనాతీతమని, తీవ్ర గాయాలపాలై అచేతనావస్థకు చేరితే ఇతరులపై ఆధారపడి జీవితం గడపాల్సి రావడం ఎంతో దుర్భరంగా ఉంటుందని గుర్తు చేశారు. ప్రమాదాలను నిలువరించేందుకు ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా సెషన్స్ జడ్జీలు కనకదుర్గా, టి.శ్రీనివాస్, ఆశాలత, సీనియర్ సివిల్ జడ్జీలు ఎం.శ్రీకాంత్ బాబు, పి.పద్మావతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.గోపికృష్ణ, అదనపు జూనియర్ సివిల్ జడ్జీలు ఖుష్బూ ఉపాధ్యాయ్, పి.శ్రీనివాస్ రావు, మేజిస్ట్రేట్లు వి.హరికుమార్, చైతన్య, అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు, ట్రాఫిక్ ఏ.సీ.పీ నారాయణ, ఎంవిఐ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో చిరుత పులి మృతి...

**పొలం వద్దే పాతి పెట్టిన రైతు**

**రైతుచే వెలికి తీయించిన అటవీ అధికారులు**

**ముగ్గురుని అదుపులోకి తీసుకున్న అటవీశాఖ అధికారులు**











ఎల్లారెడ్డి, ఆగష్టు 28,(లోకం తీరు ) పందుల బెడదా కోసం చెరుకు పంటను సంరక్షించేందుకు ఓ రైతు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలకు తగిలి చిరుత పులి మృత్యువాత పడిన సంఘటన ఎల్లారెడ్డి మండలం హాజీపూర్ తాండా గ్రామపంచాయతీ పరిదిలోని కట్టకింది తండా సమీపంలో చెరుకు తోట వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే...తండాకు చెందిన గిరిజన రైతు కడావత్ దూప్య తన చెరుకు పంటను అడవి పందుల బెడద నుంచి కపాడు కోవడానికి విద్యుత్ తీగలు ఏర్పాటు చేశాడు. గత రెండు రోజుల క్రితం విద్యుత్ తీగలకు తగిలి చిరుత పులి మృత్యు వాతకు గురైంది. మంగళవారం గుర్తించిన రైతు భయపడి ఎక్కడ విషయం బయటకు పొక్కుతుందో అని గుట్టు చప్పుడు కాకుండా చెరుకు తోట వద్దే మృతి చెందిన చిరుత పులిని గోతి తవ్వి పాతి పెట్టాడు. ఇట్టి విషయం తండా వాసులచే అటవీ అధికారులకు తెలియడంతో, బుధవారం ఉదయం అటవీ శాఖ అధికారులు ఎఫ్ఆర్ఓ ఓంకార్ నాయక్, డీఆర్ఓలు శ్రీను నాయక్, పృథ్వీరాజ్, విక్కీ మార్టిన్, వెటర్నరీ అసిస్టెంట్ సివిల్ సర్జన్ డాక్టర్ రవికుమార్, బేస్ క్యాంప్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకున్నారు. జిల్లా అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఎఫ్ డీ ఓ రామకృష్ణ ఘటన స్థలానికి చేరుకోగా రైతు దూప్యచే పూడ్చిన చిరుత పులిని బయటకు తీసి పరిశీలించారు. రెండు రోజుల క్రితం మృత్యువాతకు గురైనట్లు గుర్తించి చిరుత పులిని ఎల్లారెడ్డి అటవీ శాఖ కార్యాలయానికి తరలించి, చిరుత పులిని క్షుణ్ణంగా పరిశీలించి,పులి గోర్లు, చర్మం తీయలేదని గుర్తించి, కార్యాలయంలోనే పోస్టు మార్టం నిర్వహించారు. అనంతరం అటవీ ప్రాంతంలో పాతి పెట్టనున్నట్లు అటవీ అధికారులు తెలిపారు. చిరుత పులిని పాతి పెట్టిన రైతు కడావత్ దూప్య, గబ్బర్ సింగ్, గోవింద్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించనున్నట్లు ఎఫ్ డీఓ తెలిపారు. విద్యుత్ తీగలు పెట్టి వన్య ప్రాణులను చంపొద్దు.రైతులు తమ పంటలను అడవి పందుల దాడుల నుంచి సంరక్షించు కునేందుకు, విద్యుత్ తీగలను ఏర్పాటు చేయవద్దని ఎఫ్ డీ ఓ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో అటవీ ప్రాంతం ఎక్కువగా ఉందని, అటవీ ప్రాంతంలో చిరుత పులులు, ఎలుగు బంట్లు సంచరిస్తున్నాయని, వన్య ప్రాణులను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

## ఎల్లారెడ్డి మండల ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నూతన కమిటీ ఎన్నిక



ఎల్లారెడ్డి ఆగస్టు -28(లోకం తీరు ) ఎల్లారెడ్డి మండల ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఎస్టీ, ఎస్సీ మండల అధ్యక్షులుగా మంత్రి వెంకటయ్య , ప్రధాన కార్యదర్శిగా భాస్కర్ రాథోడ్, కోశాధికారిగా ఎస్ సాయిలు, ఉపాధ్యక్షులుగా శివలింగం, నౌషా, సాయిలు, సంగియా, కార్యదర్శులుగా మాన్య ,శివరాములు, అనితదేవిలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని, ఉపాధ్యాయ సమస్యల కోసం సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని, సంఘ బలోపేతం కోసం అందరూ కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, ఎస్టీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఎల్లారెడ్డి నగర కార్యదర్శిగా జాషువా




ఎల్లారెడ్డి ఆగస్టు -28(లోకం తీరు )ఏబీవీపీ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం ఎల్లారెడ్డి ఏబీవీపీ నగర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఏబీవీపీ కామారెడ్డి జిల్లా కన్వీనర్ రోహిత్ అన్నారు.ఎల్లారెడ్డినగర కార్యదర్శిగా జాషువా, నగర సంయుక్త కార్యదర్శిగా వెంకట్, నగర హాస్టల్స్ ఇన్చార్జిగా వంశీలను వివిధ బాధ్యతలతో కూడిన నగర కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్టు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి జాషువా మాట్లాడుతూ ఏబీవీపీ పెద్దలు తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతకు న్యాయం చేకూరే విధంగా విద్యార్థుల పక్షాన నిలబడి విద్యార్థి గొంతుకై ప్రశ్నిస్తూ విద్యార్థి సమస్యల పైన పోరాడుతానని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి పరిషత్ పూర్వ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 28 ( లోకంతీరు )ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన కంచు రాము కరోనా సమయంలో మరణించడం జరిగింది.ఈమధ్యనే ఆయన భార్య గుండెపోటుతో మరణించడం వల్ల ఇద్దరు కూతుర్లు అనాధలయ్యారు.విషయం తెలుసుకున్న రాము చిన్ననాటి క్లాసుమెట్లు బుధవారం వారి ఇంటికి వెళ్లి కూతుర్లు ఆకృతి,లాయకృతి లను పరామర్శించి ఓదార్చారు. అనంతరం 85000 ల రూపాయలను అందజేశారు.వారికి రాము చిన్న నాటి మిత్రులు అందరు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈకార్యక్రమంలో ముప్కాల్ 1992-92 పదవతరగతి బ్యాచ్ మిత్రులు ఓ.రమేష్, ఎం.దయానంద్, ఏ.ఆనంద్ గౌడ్,లోక ముత్యం, మార మనోహార్ రాజశేఖర్,కె.రమేష్,భూమేశ్ మరియు రాంరాజు ఉమేష్ లు పాల్గొన్నారు.

## గల్ఫ్ దేశంలో చనిపోయిన వ్యక్తి మృత దేహాన్ని స్వగ్రామానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించినబాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్

బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 28 ( లోకంతీరు )మెండోరా మండలం చాకిర్యాల్ గ్రామానికి చెందిన మండోజి రాజేశ్వర్ పొట్టకూటి కోసం గల్ఫ్ దేశం దుబాయ్ వెళ్లి అక్కడ దురదృష్టవశాత్తు మరణించారు. మృతదేహం గల్ఫ్ నుండి స్వదేశానికి రావడానికి సహాయ సహకారాలు అందించి హైదరాబాద్ ఎయిర్పోర్ట్ నుండి స్వగ్రామం చాకిర్యాల్ చేరడానికి ప్రభుత్వం తరపున ఉచిత అంబులెన్స్ సౌకర్యాన్ని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కల్పించరు,ఈ సందర్భంగా గల్ఫ్ దేశంలో మరణించిన రాజేశ్వర్ మృతి పట్ల ముత్యాల సునీల్ కుమార్ సంతాపాన్ని తెలిపారు.



# ప్రభుత్వం నిరుపేదలకు పక్కా ఇళ్లను కట్టించాలి..

### అబ్బ గొని అశోక్ గౌడ్ డిమాండ్....



బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 28 అబ్బ గోని అశోక్ గౌడ్ మాట్లాడుతూ ..రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ లకు ఇల్లు లేని నిరుపేదలకు



కులవృత్తులు చేసుకునే కార్మికులకు పక్కా ఇళ్లను కట్టించాలని అబ్బ గోని అశోక్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా బీసీ కుల గణన జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మరియు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కామారెడ్డి డెకరేషన్ లో భాగంగా42% స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించాలని తెలియజేశారు.

# కనీస వేతనాలు అమలుకై ఈనెల 30 ఛలో ఎస్.పి.డి ఆఫీస్ ను జయప్రదం చేయండి

### ఎం.సుధాకర్, ఐ.యుఫ్.టి.యు జిల్లా ప్రధానకార్యదర్శి

నిజామాబాదు, ఆగస్టు 28 ( లోకంతీరు ) : కేజీబీవీ, యుఆర్ఎస్, మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టీచింగ్, వర్కర్లకు బేసిక్ పే అమలు కోసం, ఇతర డిమాండ్ల పరిష్కారం కోసం ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టీ.యు) ఆధ్వర్యంలో ఈనెల 30న జరిగే చలో ఎస్.పీ.డీ , (హైదరాబాద్) కార్యాలయం పిలుపును జయప్రదం చేయాలని మోపాల్ కేజీబీవీ వద్ద పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టీ.యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ కేజీబీవీ, యుఆర్ఎస్, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్, వర్కర్లకు వెంటనే కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ముఖ్యంగా కాలేజీలుగా అప్ గ్రేడ్ ఐన కేజీబీవీల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బందిని నియమించాలన్నారు. రిటర్మెంట్ వయసును 65 ఏళ్లకు పెంచాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. ఉద్యోగ, ఆరోగ్య భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. వంట పాత్రలు ఇతర సామాగ్రిని సరిపడా కొత్తవి అందించాలన్నారు. డ్యూటీచార్ట్ అమలు చేసి, పనిభారం తగ్గించాలన్నారు. కంప్యూటర్ ఒకేషనల్ ఇన్స్ స్టక్టర్లకు ఫుల్




టైం వేతనాలు ఇవ్వాలన్నారు. ఏఎన్ఎం లకు నైట్ డ్యూటీలు తగ్గించాలన్నారు. నాన్ టీచింగ్ సిబ్బందికి బదిలీలు చేపట్టాలన్నారు. గత, ప్రస్తుత ముఖ్యమంత్రులు ఇచ్చిన హామీ మేరకు నాన్ టీచింగ్, వర్కర్లను రెగ్యులరైజ్ చేసే ప్రక్రియను ప్రారంభించాలన్నారు.పై డిమాండ్ల సాధన కోసం ఈనెల 30న యూనియన్ ఆధ్వర్యంలో చలో ఎస్.పి.డి (హైదరాబాద్) ఆఫీస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని కేజీబీవీ, యుఆర్ఎస్, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్ వర్కర్లు ఈ పిలుపును జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బంది సుమలత, లక్ష్మి, పుష్పలత, ప్రేమ, వాసుకి, సంతోషి, సుజాత, సరోజ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాకు అందరూ సహకరించాలి - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ఆగస్టు 28 లోకంతీరునూతన ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి నూతన ఓటర్ జాబితా తయారు 2025 పై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ జాబితా నమోదు అనేది నియంత్ర ప్రక్రియ అని ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు మరియు కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి సర్వే చేసి చనిపోయిన ఓటర్ల పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించి, ఇతర ప్రాంతాల నుంచి షిఫ్ట్ అయిన వారి పేర్లను జాబితాలో చేర్చడం, ఇతర ప్రాంతాలకు షిఫ్ట్ అయిన వారి పేర్లను తొలగించాలి. 1 జనవరి 2025 వరకు 18 సంవత్సరాల వయసు నిండినవారిని ఓటరుగా నమోదు చేసే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. నాణ్యత గల ఓటర్ జాబితాను తయారు చేయడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి, ఆర్డీవోలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు కిరణ్, మహమ్మద్ సర్వర్, బిజెపి పార్టీ నుండి వేణు, సంతోష్ రెడ్డి, ఏఐఎంఐఎం జఫర్ ఖాన్, టిడిపి కసిమాలి, బీఎస్పీ హరిలాల్, ఆమ్ ఆద్మీ పార్టీ లాల్ భాష తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వైజ్ఞానిక దృక్పథాన్ని అలవర్చుకోవాలి





కామారెడ్డి జిల్లా ఆగస్టు 28 లోకంతీరువైజ్ఞానిక దృక్పథాన్ని అలవర్చుకొని ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ విద్యార్థులకు ఉద్బోధించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కామారెడ్డి మండలంలోని గర్గుల్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో సంభాషించారు. విద్యార్థుల పాఠ్యాంశాల పై పలు ప్రశ్నలు వేసి, వారి సమాధానాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అటల్ టింకరింగ్ ల్యాబ్ ను పరిశీలించారు. మండలంలోని విద్యార్థులందరు షెడ్యూల్ ప్రకారం వినియోగించుకునే విధంగా ప్రణాళిక రూపొందించాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని కలెక్టర్ ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జడ్పీ సీఈఓ చందర్ నాయక్, డిఆర్డిఓ సురేందర్, ఎంఈఓ పంచాయతీ సెక్రెటరీ తదితరులు ఉన్నారు.

# ఫుట్బాల్ టోర్నమెంట్ బహుమతి గెలుపు

రామారెడ్డి, ఆగస్టు 28 (లోకం తీరు)రామారెడ్డి మండల కేంద్రం చెందిన క్రీడాకారులు వారి నైపుణ్యాన్ని సత్తా చాటారు.16 వ యువజ్యోతి జాతీయ క్రీడ దినోత్సవాల సంబరాలు సందర్భంగా యువజ్యోతి జోనల్ డిస్ట్రిక్ట్ ఫుట్ బాల్ కప్ రామాయంపేట్ లో నిరహించిన ఫుట్ బాల్ టోర్నీ లో రామారెడ్డి, కామారెడ్డి, రామాయంపేట్, మెదక్, గజ్వేల్, నిజామాబాద్, టీములు పాల్గొన్నాయి, ఈ టోర్నమెంట్ అండర్ -16, అండర్ -14 భాగంలో మెగా హిందు ఫుట్ బాల్ క్లబ్ మొదటి బహుమతి రామరెడ్డి జట్టు విజయం సాధించడం జరిగింది. ఈ జట్టుకు కోచ్ గా , మేనేజర్ గా బాల్ రాజు, నరసింహులు (సంజు) వివరించడం జరిగిందని ఆ జట్టు నిర్వాహకులు తెలిపారు.



## వై ఆర్ జీ కేర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం




కామారెడ్డి జిల్లా దోమకొండ ఆగస్టు 28 లోకంతీరువై ఆర్ జీ కేర్ లింకు వర్కర్ స్కీం ఆధ్వర్యంలో దోమకొండలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. దోమకొండ పి హెచ్ సీ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు తీవ్రమైతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. అనంతరం వై ఆర్ జి కేర్ లింకు వర్కర్ స్కీం డీ ఆర్ పీ సుధాకర్ మాట్లాడుతూ... హెచ్ఐవి, టీబీ, సుఖ వ్యాధులపై అవగాహన కల్పించారు. అవగాహన, జాగ్రత్తలతోనే హెచ్ఐవి, టిబి రహిత సమాజం ఏర్పడుతుందన్నారు. ఈ శిబిరంలో 60 మందికి రక్త పరీక్షలు చేశారు. పలువురికి స్థానిక పల్లె దావఖానాలో మందులను అందించారు. ఈ కార్యక్రమంలో పీ హెచ్ సీ వైద్యురాలు భానుప్రియ, పల్లె దావఖాన ఎం ఎల్ హెచ్ పి జ్యోతి, లింకు వర్కర్ స్కీమ్ సూపర్వైజర్ జ్యోతి, లింకు వర్కర్లు బాలకిషన్, శివరాం, స్థానిక వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయింపు



రామారెడ్డి, ఆగస్టు 28 (లోకం తీరు)రామారెడ్డి మండల కేంద్రంలో బుధవారం గ్రామంలోని రెండవ వార్డు , మూడవ వార్డు ప్రజలు గత నాలుగు రోజుల నుండి మిషన్ భగీరథ నీళ్లు, రాకపోవడం వలన ప్రజలలో ఓపిక నశించి కాలి బిందెలతో రోడ్డు పైకి ధర్నాకు దిగారు. ప్రస్తుతం వాటర్ సప్లై చేస్తున్న పోచమ్మ దేవాలయం ప్రక్కన గల బోరు కాలిపోయి నందున దాన్ని రిపేర్ చేయించుటకు తీశారు. ఇంత వరకు బోరు రిపేరు చేయించలేదు..? అందువల్ల నీళ్ల ఎద్దడి రావడం జరిగింది. ప్రతిరోజు కనీసం త్రాగడానికి కూడా నీళ్లు రావడం లేదు, ఇంత జరుగుతున్న కనీసం గ్రామ సెక్రటరీ, ప్రత్యేక అధికారి, లేదా గ్రామ పంచాయతీ సిబ్బంది. ఈ యొక్క నీటి ఎద్దడి పై తాత్కాలిక మరమ్మత్తు ల కొరకు ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకపోవడం నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి, వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి ఎద్దడి నీటి ఇబ్బందులు ఎదురవకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ యొక్క వార్డులలో మంచినీటి సౌకర్యం కోసం బోర్ మోటారు అదేవిధంగా మిషన్ భగీరథ నుండి వచ్చే నీరు సజావుగా వచ్చే విధంగా చూడాలని రెండవ వార్డు,మూడవ వార్డు ప్రజలు డిమాండ్ చేశారు.

## మహిళకు క్షమాపణ చెప్పి తెలంగాణలో అడుగు పెట్టాలి-- జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి

రామారెడ్డి, ఆగస్టు 28 (లోకం తీరు)లిక్కర్ స్కామ్ లో అరెస్టయి బెయిల్ పై విడుదల అయినంత మాత్రాన కేసు గెలిచినట్టేనా..? ఎమ్మెల్సీ కవిత ని కోర్టు నిర్దోషిగా ప్రకటించిందా..? ఎందుకు ఈ సంబరాలు? ఆర్భాటాలు, తెలంగాణ మహిళ ల పరువు ప్రతిష్టలను దేశ రాజధానిలో దిగజార్చిన, బతుకమ్మగా చెప్పుకునే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలంగాణ మహిళా లోకానికి క్షమాపణ చెప్పి తెలంగాణలో అడుగు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం అని అదేవిధంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఏర్పాటుచేసిన ఉద్యమ పార్టీ, రాజకీయ పార్టీగా మారి కోట్ల రూపాయలు దోచుకొని, అవి సరిపోవటం లేదని టీఆర్ఎస్ పార్టీని, దేశంలో దోచు కొనడానికి బిఆర్ఎస్ పార్టీగా పేరును మార్చి దేశాన్ని దోచేశారు. ప్రజలు వీటన్నిటిని గమనించి, అసెంబ్లీ ఎన్నికల్లో మీకు తగిన గుణపాఠం చెప్పారు. అయినా మీ అక్రమాలు, అవినీతి, దొర అహంకార బుద్ధి తగ్గకపోవడంతో, పార్లమెంట్ ఎన్నికల్లో మీ బిఆర్ఎస్ ఉనికి లేకుండా చేసిన మీకు బుద్ధి రావటం లేదు. తెలంగాణ ఉద్యమానికి ముందు, మీ ఆర్థిక పరిస్థితి ఏంటో ప్రజలకు తెలుసు, నేడు దుబాయ్ లో బూజు ఖలీఫా టవర్లో విలాస వంతమైన బిల్డింగ్స్ కొనుగోలు చేయడం మీ అవినీతికి నిదర్శనం. ప్రజలు తెలంగాణను తెచ్చుకున్నది నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకుంటే, రాష్ట్రం ఏర్పడిన తర్వాత గద్దల లాగా మీ కుటుంబ సభ్యులు రాష్ట్రాన్ని దోచేస్తున్నారని మండిపడ్డారు



## పేకాట రాయుళ్లు అరెస్ట్...

ఆర్మూర్,ఆగస్టు 28(లోకంతీరు) పేకాట ఆడుతున్న నలుగురిని పట్టుకున్నట్లు టాస్క్ ఫోర్స్ అధికారులు పేర్కొన్నారు. తెలిపిన వివరాల ప్రకారం?ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆలూరు మండల కేంద్రంలో గల ఆలూరు గ్రామంలో పక్క సమాచారం మేరకు పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పట్టుకొని అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు.వారి నుంచి రూ. 11370 నగదు స్వాధీన పరుచుకున్నట్లు పేర్కొన్నారు. వారిని పట్టుకుని ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# సినిమా తీరు

## దర్శకుడికి దారి చూపించే సిరివెన్నెల పాట..!




తన గేయ రచనలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారు సిరివెన్నెల ీతారామ శాస్త్రి. తెలుగు సినిమా పాటను ప్రేక్షకులు సైతం సాహిత్యాన్ని అర్థం చేసుకునే ్థాయికి చేరవేసేలా ఆయన కృషి చేశారు. సిరివెన్నెల తో మొదలైన ఆయన పాటల ప్రస్థానం న్నో వేల పాటలతో తెలుగు సినిమా పాటకు అందాన్ని తెచ్చిపెట్టాయి. సినిమాకు పాట ుడా ప్రాణం పోయాలనే ఆలోచనతో ప్రతి పాట.. ప్రతి మాట ఎంతో గొప్పగా రాసి ప్రేక్షకుల సులు గెలుచుకున్నారు శాస్త్రి గారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన రూపంలో మనతోనే.. మన హృదయాల్లో ఉంటారు. ఐతే సిరివెన్నెల గారితో సినీ ప్రముఖులకు సత్సంబంధాన్ని నా ఉచ్ఛ్వాసం కవనం ప్రోగ్రాం తో ప్రేక్షకులతో పంచుకుంటున్నారు. ఎంతోమంది సెలబ్రిటీస్ ఇప్పటికే ఈ కార్యక్రమంలో పాల్గొనగా లేటెస్ట్ గా డైరెక్టర్ క్రిష్ సిరివెన్నెల తో తన అనుబంధాన్ని చెప్పారు. క్రిష్ సినిమాలో పాటలకు ప్రత్యేక స్థానం ఉంటుంది. ఆయన చాలా విషయాలను పాటతోనే ప్రేక్షకులకి చెబుతారు. సినిమాలో పాటకి ఉన్న ఔచిత్యం ఏమిటని ఆయన్ను అడిగితే.. సినిమాకు అసలు పాటలే బలం అంటున్నారు క్రిష్. ఇక శాస్త్రి గారు పాటలు సినిమాకు చాలా అవసరమని నేను నమ్ముతా. పాటని సినిమాకు వారధిగా చేసే గేయ రచయిత ఆయన. శాస్త్రి గారు పాట రాశారంటే అప్పటివరకు జరిగిన కథ.. జరుగుతున్నదీ, జరగబోయేది కూడా చెబుతారు. దర్శకుడికే దారి చూపించేలా సిరివెన్నెల పాట ఉంటుందని అన్నారు క్రిష్. ఇది మంచి ప్లానే.. ప్రతి పాటను శాస్త్రి గారు ప్రశ్నతో సంధిస్తారు. సినిమాలో ఆయన ఒక్క పాట రాసినా సరే కథ మొత్తం వింటారు. ప్రతి డైరెక్టర్ ఒక పుస్తకం పెట్టి స్టోరీ, క్యారెక్టర్స్ ఏంటన్నది చూసుకుని ఆ తర్వాత పాట రాసేవారని క్రిష్ అన్నారు. గమ్యం సినిమాలో ఎంత వరకు సాంగ్ కోసం నేను కథ చెబితే ఆయన మొత్తం జీవితాన్ని తీసుకొచ్చి పాటలో పెట్టేశారు. శాస్త్రి గారితో పనిచేస్తే డైరెక్టర్స్ పని సులభం అవుతుంది. ఐతే ఆయన ఎంత గొప్పగా రాసిన దానికి తగినట్టుగా తీయగలగాలి కదా అనే సాంగ్ చేసేప్పుడు సిరివెన్నెల గారిని తలచుకుని చేశామన్నారు క్రిష్. తెలుగు సాహిత్యానికి జాతీయ అవార్డ్.. అది కూడా తను తీసిన గమ్యం సినిమాకు వచ్చింది. ఐతే మనం ఢిల్లీకి చాలా దూరంలో ఉన్నాం. ఆయన రాసిన పాటల ముందు అవార్డులే చిన్నబోతాయి. పాటల రూపంలో ఆయన మనకి దొరకడం అదృష్టమని అన్నారు క్రిష్. అసలు క్రిష్ డైరెక్టర్ ఎలా అయ్యారన్నది చెబుతూ.. అమెరికాలో చదువు పూర్తి చేశాక సినిమాల్లో రావాలనిపించింది. డైరెక్షన్ కన్నా కథలు రాయడం ఆసక్తి. ఐతే వచ్చాక అనుకోకుండా డైరెక్టర్ ని అయ్యాను. మొదటి సినిమా రెండు కోట్ల బడ్జెట్ తో తీశా.. ఆ సినిమాకు శాస్త్రి గారి పాటకి 2 లక్షలు తీసుకుంటారని తెలిసి మెయిన్ గా ఒక సాంగ్ రాయించి మిగతావి బయట రాయించాలని కోగా పరిచయమయ్యాక వెళ్లి కథ చెప్పా.. ఐతే ఇలానే సినిమా తీస్తావా వద్దు అని ఆయన కొన్ని మార్పులు చెప్పారు. మళ్లీ రెండోసారి కథ చెబితే సినిమాకు ఆరు పాటలు రాస్తానన్నారు. కానీ 12 లక్షలు నేను ఇవ్వలేనని అంటే నాకు కథ కరెక్ట్ గా చెప్పు ఒక్క రూపాయ్ తీసుకోను. సినిమా రిలీజ్ అయ్యాక నువ్వెంత ఇచ్చినా తీసుకుంటానని అన్నారు.

## మత్తు వదిలించే చిట్టి లుక్ చూశారా..!




2019లో వచ్చిన సూపర్ హిట్ క్రైమ్ కామెడీ చిత్రం మత్తు వదలరా కి సీక్వెల్ రూపొందింది. మొదటి భాగంకు దర్శకత్వం వహించిన రితేష్ రానా దర్శకత్వంలోనే ఈ సీక్వెల్ రూపొందింది. మత్తు వదలరా 2 సినిమాలో శ్రీ సింహా, నరేష్ అగస్త్య లు హీరోలుగా నటించగా కమెడియన్ సత్య కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. వీరి ముగ్గురి కాంబోలో వచ్చే కామెడీ సన్నివేశాలు కచ్చితంగా ప్రేక్షకులను నవ్విస్తాయని, మరో విజయాన్ని దక్కించుకోవడం ఖాయం అంటూ చిత్ర యూనిట్ సభ్యులు చాలా నమ్మకంగా కనిపిస్తున్నారు. సెప్టెంబర్ 13న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న మత్తువదలరా సినిమాలో జాతిరత్నాలు ఫేం చిట్టి అలియాస్ ఫరియా అబ్దుల్లా కీలక పాత్రలో కనిపించబోతుంది. పోలీస్ ఆఫీసర్ నిధి గా ఫరియా కనిపించబోతుంది. అందుకు సంబంధించిన పోస్టర్ ను తాజాగా మేకర్స్ రిలీజ్ చేశారు. ఫరియా పర్సనాలిటీకి తగ్గట్లుగా నిధి పాత్ర లుక్ ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. కామెడీ పాత్రలకు బాగా సెట్ అవుతున్న ఫరియా అబ్దుల్లా మరోసారి ఈ సినిమాలో కామెడీ తో అలరించే అవకాశం ఉందని భావిస్తున్న తరుణంలో అనూహ్యంగా సీరియస్ ఆఫీసర్ గా, చేతిలో గన్ తో కనిపించి సర్‌ప్రైజ్ చేసింది. జాతిరత్నాలు సినిమా తర్వాత ఫరియా అబ్దుల్లాకి చాలా అవకాశాలు వచ్చాయి. కానీ ఎక్కువ శాతం బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచాయి. కొన్ని సినిమాల్లో పెద్దగా ప్రాముఖ్యత లేని పాత్రల్లో కనిపించింది. కానీ మత్తువదలరా 2 సినిమాలో మాత్రం కీలక పాత్రలో కనిపించబోతున్నట్లుగా ఫస్ట్ లుక్ పోస్టర్ ను చూస్తే అర్థం అవుతోంది.

## అందానికే మరో అందం....



## కన్నడ లోకల్ స్టార్స్ తో నాని.. ఇది మంచి ప్లానే..

నేచురల్ స్టార్ నాని ఒక సినిమా చేశాడు అంటే అది మొదలైనప్పటి నుంచి థియేటర్లోకి వచ్చే వరకు కూడా అన్ని పనులు దగ్గరుండి చూసుకుంటూ ఉంటాడు. ముఖ్యంగా ప్రమోషన్స్ విషయంలో అత్యంత బాధ్యతతో నడుచుకునే యువ హీరోలలో నాని టాప్ లిస్టులో ఉన్నాడు అని చెప్పవచ్చు. ఒక సినిమాను జనాల్లోకి ఎలా తీసుకువెళ్లాలో నానికి చాలా బాగా తెలుసు. ఇక ఈసారి సరిపోదా శనివారం సినిమా కోసం అతను ఇంకా ఎక్కువగానే కష్టపడుతున్నాడు అని అర్థమవుతుంది.ు సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్ కొనసాగుతున్న సమయంలోనే నాని ప్రమోషన్స్ స్టార్ట్ చేశాడు. ఇక కొన్నిసార్లు



హీరోయిన్ మిగతా ఆర్టిస్టులు కూడా అతనితో ఉన్నప్పటికీ నాని ఎక్కువ స్థాయిలోనే సినిమాను ప్రమోట్ చేస్తూ కనిపిస్తున్నాడు. ఎవరు ఉన్నా లేకపోయినా కూడా అతను ప్రతి ోట సినిమాను జనాల్లోకి తీసుకు వెళుతూ ఉన్నాడు. సరిపోదా శనివారం కేవలం ెలుగులోనే కాకుండా మిగతా భాషల్లో కూడా గ్రాండ్ గా విడుదల అవుతుంది. ఇక ందీలో అవసరమైన మేరకు ప్రమోషన్స్ చేసిన నాని ఆ తర్వాత తమిళంలో నటుడు ార్యతో కలిసి బాగానే ప్రమోట్ చేశాడు. కన్నడ ఇండస్ట్రీలో కూడా అతను తీసుకున్న గ్రత్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నాని ఒక్కడే కర్ణాటక వెళ్లి అక్కడ కల్ స్టార్స్ టెజో సినిమాకు ఉపయోగపడే విధంగా ప్రమోషన్స్ చేస్తూ ఉన్నాడు. కన్నడ ై అడుగుపెట్టగానే అక్కడ స్టార్ హీరో సుజిత్ ను కలిశాడు. ఈగ సినిమాలో కలిసి వర్క్ చేశారు కాబట్టి ఆ స్నేహబంధం ముందు నుంచి ఉంది. ఇక శివరాజ్ కుమార్ తో కూడా ప్రత్యేకంగా చేసిన ప్రమోషన్ వైరల్ అయింది. శివరాజ్ కుమార్ నటించిన భైరతి రణగల్ సినిమా నవంబర్లో విడుదల కాబోతోంది. ఆ సినిమాతో కలిపి నాని తన సినిమాను ప్రమోట్ చేశాడు. అందుకు సంబంధించిన ఫోటోలు వీడియోలు కూడా వైరల్ అవుతున్నాయి. అక్కడ జనాలకు కనెక్ట్ అయ్యే విధంగా లోకల్ స్టార్స్ ను కలుపుకున్న విధానం చూస్తూ ఉంటే నాని సినిమా కోసం ఎంతలా ఆలోచిస్తున్నాడో అర్థం చేసుకోవచ్చు. కన్నడ గడ్డపై మన హీరోలకు మంచి మార్కెట్ ఉంది. నాని గత సినిమాలకు కూడా అక్కడ మంచి కలెక్షన్స్ అయితే వచ్చాయి. ఇక టాలీవుడ్ లో ఒక మాస్ సినిమా వస్తోంది అంటే తప్పకుండా కన్నడంలో మంచి క్రేజ్ ఉంటుంది. ఇప్పుడు సరిపోదా శనివారంకు కూడా అదే రెస్పాన్స్ వస్తుంది అని నాని అక్కడ ప్రేక్షకులను ఎక్కువగా ఎట్రాక్ట్ చేయాలని చూస్తున్నాడు. మరి ఈ తరహా ప్రణాళికలు సినిమాకు ఎంతవరకు హెల్ప్ అవుతాయో చూడాలి.




## టీ20 ప్రపంచకప్‌లో చేరిన ఐదుగురు ఆటగాళ్లు.. లిస్టులో టీమిండియా యువ సెన్సేషన్




మహిళల ౨20 ప్రపంచ కప్ 2024 కోసం భారత మహిళల జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. మరోసారి హర్మన్‌ప్రీత్ కౌర్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనుంది.ఈసారి మహిళల టీ20 ప్రపంచకప్‌నకు బంగ్లాదేశ్‌కు ఆతిథ్యం లభించింది. అయితే దేశంలోని అధ్వాన్నమైన పరిస్థితులు, పెరుగుతున్న ఉద్రిక్తత కారణంగా, ప్రపంచ కప్‌ను బంగ్లా నుంచి మార్చవలసి వచ్చింది. ఇప్పుడు మహిళల టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లు దుబాయ్, షార్జాలో జరగనున్నాయి.భారత మహిళల జట్టును వెల్లడించిన తర్వాత, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు చెందిన ఐదుగురు ఆటగాళ్లు జట్టులో ఎంపికైనట్లు చూడవచ్చు.ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఆశా శోభన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడుతోంది. మహిళల ప్రీమియర్ లీగ్‌లో ఆమె ఇప్పటివరకు 15 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో ఆశా బౌలింగ్ చేస్తూ 17 వికెట్లు పడగొట్టింది. ఇప్పుడు ఆమె ౨20 ప్రపంచ కప్ 2024 కోసం భారత మహిళల జట్టులో ఎంపికైంది.ఫాస్ట్ బౌలర్ రేణుకా సింగ్ కూడా మహిళల ప్రీమియర్ లీగ్‌లో ఖీఅః తరపున ఆడుతుంది. ఇప్పటి వరకు ఆర్‌సీబీ తరపున 16 మ్యాచ్‌లు ఆడింది. బౌలింగ్‌లో రేణుక 3 వికెట్లు పడగొట్టింది. ప్రపంచకప్‌లో పాల్గొనే భారత జట్టులో రేణుక కూడా చేరింది.శ్రేయాంక పాటిల్ అద్భుతమైన బౌలర్. మహిళల ప్రీమియర్ లీగ్‌లో ఖీఅః తరపున శ్రేయాంక ఇప్పటివరకు 15 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో ఆమె బౌలింగ్ చేస్తూ 19 వికెట్లు పడగొట్టింది. శ్రేయాంక కూడా ప్రపంచకప్ కోసం టీమ్ ఇండియాలో చేరింది.రిచా ఘోష్ అద్భుతమైన బ్యాటర్. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2024లో ఖీఅః తరపున ఆమె ఎన్నో అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడింది. రిచా ఇప్పటి వరకు ఖీఅః తరపున 18 మ్యాచ్‌లు ఆడింది. అందులో ఆమె బ్యాటింగ్ చేస్తూ 395 పరుగులు చేసింది. ఆ తర్వాత ఇప్పుడు రిచా మ్యాజిక్ మహిళల ప్రపంచ కప్ 2024లో చూడవచ్చు.మహిళల ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు స్మృతి మంధాన కెప్టెన్‌గా వ్యవహరిస్తోంది. ఖీఅః తరపున ఇప్పటివరకు 18 మ్యాచ్‌లు ఆడింది. బ్యాటింగ్‌లో మంధాన 449 పరుగులు చేసింది. ఇందులో 2 అర్ధ సెంచరీలు కూడా ఉన్నాయి. ఆమె కెప్టెన్సీలో, మంధాన ఖీఅఃని మహిళల ప్రీమియర్ లీగ్ టైటిల్‌ను గెలుచుకంది. ఇప్పుడు ప్రపంచకప్‌లో సందడి చేసేందుకు స్మృతి మంధాన సిద్ధమైంది.

## ఉదయం పూటే గుండెపోటు రావడానికి కారణాలు ఏంటి? సాధారణ లక్షణాలు ఎలా ఉంటాయి? నివారించే మార్గాలు!!



కరోనావైరస్, లాక్ డౌన్ తర్వాత గుండెపోటుతో మరించే వారికి సంఖ్య అమాంతం పెరిగిపోయింది. గతంతో పోల్చితే ఈ రెండు మూడు ఏళ్ళలో మరణాల సంఖ్య ముఖ్యంగా గుండెపోటు మరణాల సంఖ్య పెరగడానికి కారణాలు ఏంటో అంతుపట్టడం లేదు. స్త్రీ మరియు పురుషులతో పోల్చితే ఈ సంఖ్య పురుషుల్లోనే ఎక్కువగా కనబడుతోంది. ఈ మధ్య కాలంలో సినీ ఇండస్ట్రీలో కూడా చాలా మంది గుండె పోటుతో చనిపోయిన వారి సంఖ్య చాలానే ఉంది. ఇదే క్రమంలో రీసెంట్ గా తారకరత్న గుండెపోటుతో హాస్పిటల్లో చేరి ఇరవై ఎనిమిది రోజుల పాటు ప్రాణాలతో పోరాడి మరణించిన విషయం తెలిసిందే.చాలా వరకు గుండెపోటులు తెల్లవారుజామున మరియు నిద్రలో వస్తాయని మనం విన్నాము. ఇతర సమయాల్లో కంటే ఉదయాన్నే గుండెజబ్బులు ఎందుకు ఎక్కువగా వస్తాయని, దీనికి శాస్త్రీయ కారణాలు ఏమిటో మనం తెలుసుకుంటే మంచిది. ఈ కారణాలు మరియు లక్షణాలను ఈ కథనం ద్వారా తెలుసుకోవడం వల్ల గుండెపోటు ప్రమాదాన్ని నివారించవచ్చు మరియు తగ్గించవచ్చు.గుండెపోటు గురించి అపోహలుఒకరు అధిక ఒత్తిడికి లోనైనప్పుడు, అధిక బరువులు మోయడంతోపాటు తీవ్రమైన శారీరక శ్రమల సమయంలో లేదా అధిక రక్తపోటు, ఊబకాయం మరియు కొన్ని ఇతర వైద్య కారణాల వల్ల మాత్రమే గుండెపోటు వస్తుందని మనం ఇదివరకు భావిస్తున్నాం. అయితే మనం ఊహించని, ఆలోచించలేని కొన్ని చిన్న విషయాలు కూడా ఇలాంటి గుండెపోటుకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా తెల్లవారుజామున ఇలా జరగడానికి కొన్ని కారణాలున్నాయి.2 నెలల్లో 70 కిలోలు తగ్గించిన వైద్యులు, అతి ఊబకాయం అంటే ఏంటి? బెరియాట్రిక్ సర్జరీ ఎవరికైనా చేస్తారా?2 నెలల్లో 70 కిలోలు తగ్గించిన వైద్యులు, అతి ఊబకాయం అంటే ఏంటి? బెరియాట్రిక్ సర్జరీ ఎవరికైనా చేస్తారా?ఉదయం గుండెపోటుకు కారణాలుమయోకార్డియల్ ఇన్ఫార్క్షన్ అనేది కరోనరీ హార్ట్ డిసీజ్ (అఊఆ) యొక్క అత్యంత సాధారణ రూపం. గుండె ధమనుల గోడలపై ఫలకం ఏర్పడినప్పుడు, రక్త నాళాలు ఇరుకైనవి. రక్త నాళాలు కుంచించుకుపోవడంతో, గుండెకు రక్త ప్రసరణ తగ్గడం ప్రారంభమవుతుంది.దనంగా, ఫలకం రక్త నాళాలను మూసుకుపోతుంది, రక్త నాళాల గుండా రక్తం గడ్డకట్టడానికి కారణమవుతుంది మరియు ధమనిని అడ్డుకుంటుంది. ఇది రక్త ప్రసరణను పూర్తిగా అడ్డుకుంటుంది మరియు గుండెపోటుకు కారణమవుతుంది.ఆందోళనకరరీతిలో అడెనోవైరస్ కేసులు, పిల్లలతో నిండిపోతున్న దవాఖానాలుంటవ అజీబవబ: ఆందోళనకరరీతిలో అడెనోవైరస్ కేసులు, పిల్లలతో నిండిపోతున్న దవాఖానాలుఉదయం పూట గుండెపోటు ఎందుకు ఎక్కువగా వస్తుంది?ఇతర సమయాల్లో కంటే ఉదయాన్నే గుండెపోటు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వివిధ వైద్య అధ్యయనాలు చెబుతున్నాయి.దీనికి అతి ముఖ్యమైన కారణం మన రక్తంలో ఖం1 అనే ప్రొటీన్ రకం పెరగడమే. ఇది రక్తం గడ్డకట్టడం మరియు రక్తం కరగకుండా నిరోధించే ప్రోటీన్.ఖం1 ప్రోటీన్ స్థాయిలు మనం రాత్రిపూట నిద్రించిన తర్వాత, సాధారణంగా ఉదయం మేల్కొన్నప్పుడు 4 - 6.30 గంటల ప్రాంతంలో మన శరీరంలో అత్యధికంగా ఉంటుంది.ఈ అదనపు ఖం1 ప్రోటీన్ రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని పెంచుతుంది. ఫలితంగా గుండెకు రక్తప్రసరణ తగ్గి బాగా దెబ్బతింటుంది. యోని ఇన్ఫెక్షన్ అంటే ఏమి? ఏవిధంగా వస్తుంది?లక్షణాలు మరియు హోం రెమెడీస్.. యోని ఇన్ఫెక్షన్ అంటే ఏమి? ఏవిధంగా వస్తుంది?లక్షణాలు మరియు హోం రెమెడీస్..!మరికొన్ని కారణాలుమీరు పడుకుని, నిద్రపోయే ముందు ఏదో ఒక దాని గురించి ఆలోచిస్తున్నప్పుడు చాలా ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ ఉత్పత్తిని పెంచుతుంది.తెల్లవారుజామున గుండెపోటు రావడానికి ఇది కూడా ఒక ప్రధాన కారణం కావచ్చు. కాబట్టి ఉదయాన్నే ఉత్సాహంగా లేవాలంటే, రాత్రి నిద్రపోయేటప్పుడు ఆనందంగా ఉండాలి

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY BYAGAL SRINIVAS, PRINTED AT S.S. PRINTERS & FILE MAKERS, PUS ALAGALLY, JAWAHAR ROAD, Town & Dist.NIZAMABAD- 503001, TELANGANA STATE, PUBLISHED AT H.NO: 6-11-174/1, NAMDEVWADA, Town & Dist. NIZAMABAD, TELANGANA STATE - 503001.EDITOR: BYAGAL SRINIVAS.